
# వివాహ వేడుకకు హాజరైన ప్రభుత్వ విప్



కోనరావుపేట జూన్ 11 (తెలంగాణ పత్రిక):

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో పెంట కళ్యాణ్ కీర్తన ల వివాహం జరగగా ఇట్టి వేడుకకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,డైరెక్టర్ బాశేట్టి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు నాగండ్ల భూమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు పెంతల శ్రీనివాస్,నాయకులు పల్లె రవీందర్ రెడ్డి,బందేల సదానందం,అవుధూత శ్రీధర్,పాకాల వినయ్, ఇద్దగిరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూతబడిన పాఠశాలను పునర్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 12 (తెలంగాణ పత్రిక)

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం యావాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల గత కొన్ని సంవత్సరాల క్రితం మూతపడగా ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాఠశాలను పునర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలను ప్రారంభించి అదే పాఠశాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు, ఆ తర్వాత సమావేశంలో విద్యార్థులకు ప్రభుత్వము అందిస్తున్న యూనిఫాములను అందజేశారు,ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,కొత్తగా ప్రవేశపెట్టిన అంగన్వాడి లో చదువుకొనే చిన్నారులకు ఎగ్ బిర్యానీ అనే పథకాన్ని ప్రారంభించి విద్యార్థులకు ఎగ్ బిర్యానీ వండించారు...ఆ తర్వాత చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఇదే సందర్భంలో గత రెండు సంవత్సరాలుగా “”శాలువాలు వద్దు నోట్ బుక్స్ ముద్దు”” అనే నినాదంతో బీర్ల ఫౌండేషన్ కి వచ్చిన నోట్ బుక్స్ ని బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారులకు అందజేయడం జరిగింది.

## కాంగ్రెస్ నాయకులు చందా సతీష్ అంతిమయాత్రలో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



కొత్తగూడెం ఆర్ సి జూన్ 12 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు,చందా సతీష్ కుమార్, బుధవారం సాయంత్రం హార్ట్ ఎటాక్ తో మరణించారు. గురువారం మండలం పరిధి,నారాయణపురం గ్రామంలోని సతీష్ స్వగృహంలో భౌతిక కాయానికి,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, ఖమ్మం జిల్లా డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, పూలమాలవేసి నివాళులర్పించారు., నారాయణపురం,గ్రామంలోని ఇంటి వద్ద నుండి దహన వేదిక వరకు జరిగిన అంతిమయాత్రలో,కొత్వాల, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ తండ్రి,చందా వెంకటేశ్వరరావు, సోదరులు చందా మోహన్, చందా రమేష్, సతీమణి చందా వాసుకి , లతో పాటు కుటుంబ సభ్యులను,కొత్వాల, పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ నిర్మల పుల్లారావు, అశ్వరావుపేట సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,

# ఆదివాసుల సాగు భూమికి హక్కు కల్పించాలి...!

**-జి ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్**
**-ప్రభుత్వ భూములను కాపాడటంలో రెవిన్యూ యంత్రాంగం విఫలం...**
**-భూమి దక్కేవరకు ఉద్యమం ఆగదు...**



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జూన్ 12

రెవిన్యూ భూమి కాపాడటంలో రెవిన్యూ యంత్రాంగం పూర్తిగా విఫలం అయ్యారు గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ఆరోపించారు.గురువారం కొమరం భీం కాలని ఆదివాసులతో సమావేశం ఏర్పాటు చేసి,గొండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ. వెంకటాపురం మండలం వాడగూడెం (జి) సర్వే నెంబర్ 27 లో వంద ఎకరాల ప్రభుత్వ భూములను ఫారెస్ట్ శాఖకు ధారధతం చేశారని అన్నారు.అదే సర్వే నెంబర్ 27 లో కొమరంభీమ్ కాలని ఆదివాసులు పొడు కొట్టు వ్యవసాయానికి అనుకూలంగా భూమి మార్చుకొని సాగు చేస్తుంటే రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు ఎందుకు పెట్టారని సూటిగా ప్రశ్నించారు.గతంలో అదే భూమిలో గిరిజనేతరులు ఆదివాసులని అడుకుని చుట్టూ బొండరీలు ఏర్పాదు చేస్తుంటే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఏం చేస్తుందని సూటిగా ప్రశ్నించారు.ఇది కేవలం రాజకీయ ప్రలోబాలతో ఆదివాసులకు భూమిని దక్కకుండా అధికారులు కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ కుట్రను గొండ్వాన సంక్షేమ పరిషత్ తిప్పి కొడుతుందని హెచ్చరించారు.కొమరం భీం కాలని ఆదివాసులకి భూమి దక్కెవరకు ఈ ఉద్యమం ఆపబోమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం కాలని ఆదివాసులు పాల్గొన్నారు...

# మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి.

**-నాగా సీతారాములు ను సన్మానించిన కొత్తగూడెం సోసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు.**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 12 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నియమితులైన నాగా సీతారాములు ను సోసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత 3 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు చేస్తున్న కృషిని గుర్తించిన కాంగ్రెస్ అగ్ర నాయకత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఈ సారి ఆయనకు టీపీసీసీ జనరల్ సెక్రటరీగా అవకాశం ఇవ్వడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోనే కాక జిల్లా వ్యాప్తంగా ఆయన చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి ఆయనకు నామినేట్ పదవి ఇవ్వాలన్నారు. యాదవ వర్గానికి చెందిన సీతారాములుకు ఇవ్వడం వల్ల బీసీలకు సమన్యాయం చేసినట్టు అయిందన్నారు.



మత్స్య శాఖ అధ్యక్షులు బానోత్ సూర్యం, భక్తుల రమేష్, కార్యదర్శి పిట్టల సాయిలు, మాజీ అధ్యక్షులు లింగం లక్ష్మయ్య, డైరెక్టర్ బానోతు మున్న కోఆప్షన్ సభ్యులు ఎట్టి భాస్కర్ రావు, గౌరవ సభ్యులు అజ్మీర, అమ్రు భూక్య లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్,దండు కృష్ణయ్య, వడుగు నరసింహారావు, మల్లిపెద్ది నాగరాజు, చల్ల వెంకటేష్, కోమారి రవీందర్, చేతుల మహేష్, గుగులోతు కోటేష్, భూక్య సంతోష్ తదితరులు నాగా సీతారాములు ను సన్మానించారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన ఏఎంసి చైర్మన్

కల్లూరు జూన్12(తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు మండల పరిధి చంద్రుపట్ల గ్రామంలో గురువారం ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి 32 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వంలో సొంత ఇంటి కల నెరవేరలేదని,ఇండ్లు లేక ప్రజలు ఎండనగా వానలుగా ఆకలి తప్పులతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగారని అని మన అందరి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సొంత ఇంటి కలను నెరవేర్చిందని అందుకు మన స్థానిక ఎమ్మెల్యే మట్టా దంపతుల కృషితో నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు కాగా అందులో కల్లూరు మండలానికి 756 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు మనమంతా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులకు రుణపడి ఉండాలని,అందుకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఎమ్మెల్యే మట్టా దంపతుల కి కానుక ఇవ్వాలని కోరారు. అనంతరం మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టి,అధికారుల ఇచ్చిన కొలతలతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. ఇంటి నిర్మాణం నాలుగు దశల్లో పూర్తి చేయాలని బేస్ మట్టం పూర్తికాగానే మొదటి దశలో బిల్లు వస్తుందని, స్లాబ్ లెవెల్ నిర్మాణంతో రెండో దశలో బిల్లు, స్లాబ్ వేసిన తర్వాత మూడో దశ బిల్లు, ఇంటి నిర్మాణం మొత్తం పూర్తి అయిన తర్వాత నాలుగో దశలో మొత్తం కలిపి ఐదు లక్షల రూపాయలు బిల్లు ప్రభుత్వం చెల్లిస్తుందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, నాయకులు కుక్కా యాలాద్రి,కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు,చంద్రుపట్ల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం వరద నష్ట నివారణపై కలెక్టర్లకు మంత్రి పొంగులేటి సూచనలు

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూన్ 12 తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో వర్షాకాలం నేపథ్యంలో వరదల కారణంగా జరిగే నష్టాన్ని నివారించేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కృష్ణ, గోదావరి నదుల పరివాహక జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈసారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని, అందుకే అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. గతంలో వరదలతో నష్టం జరిగిన ప్రాంతాల్లో ముందే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాభావం లేదా భారీ వర్షాల వల్ల తలెత్తే ఏవైనా సమస్యలు, నివేదికలను తక్షణమే ప్రభుత్వానికి అందజేయాలన్నారు.



సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో గతంలో సంభవించిన వరదలపై అధ్యయనం చేసి ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించామని, ఎలాంటి అపాయాలు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఉన్నత పాఠశాల హూల్గేర స్కూల్ లో బడి బాటలో కార్యక్రమం లో పాల్గొన్న గ్రామస్తులు



తెలంగాణ పత్రిక జూన్ 12

రాయికోడ్ మండలం హులగేరా ప్రాథమిక ఉన్నంత పాఠశాల స్కూల్ లో బడి బాట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా హులగేరా పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి గ్రామస్తులు కూడ ప్రారంభించారు,విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు తెరువక ముందే ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను మండల కేంద్రాలకు పంపిణీ చేసిందన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుతూ బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు,అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతతోపాటు కల్పించే మౌలిక వసతులు తదితర అంశాలను వివరిస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో భారండి బి దత్తుపటేల్, నాయకులు, నగేష్, సిద్ధన్న, భీమప్ప, రవీందర్, కృష్ణ, యాసిన్ నగేష్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ శివ కుమార్, జోనగామ లక్ష్మణ్, అంగన్వాడి టీచర్ పాల్గొడం జరిగింది.

## వరద బాధితులకు కార్పొరేటర్ రాగం ఆర్థిక సహాయం.



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 12,

శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్, రామయ్య నగర్ తదితర బస్తిల్లో నిన్న తెల్లవారుజామున 15 సెంటిమెటర్ల రికార్డు స్థాయిలో కురిసిన వర్షంకి ఇళ్లలోకి వరద నీరు చేరడంతో తినడానికి తిండి లేక, తాగడానికి నీరు లేక బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హుటాహుటిన వరద ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు. వరద బాధిత కుటుంబాలకు బియ్యం, సరుకులు, ఇంటి సామాగ్రి కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని, అందుకు సాయిశక్తుల కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రాకేష్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెరపైకి జాన్ బార్నెట్!

**అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన బోయింగ్ విజిల్‌బ్లోయర్**



242 మందితో అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం ఏఐ171 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ కుప్పకూలి పెను విషాదాన్ని మిగిల్చింది. అమెరికాలో అనుమానాస్పద స్థితిలో మరణించిన బోయింగ్ విజిల్ బ్లోయర్ జాన్ బార్నెట్‌ను ఈ ప్రమాదం మరోమారు గుర్తుకు తెచ్చింది. విమానం ఉత్పత్తి ప్రమాణాలను ఆధారాలతో సహా ప్రశ్నించిన ఆయన బోయింగ్‌పై దావా కూడా వేశారు. బార్నెట్ బోయింగ్‌లో క్వాలిటీ మేనేజర్‌గా పనిచేశారు. నిరుడు మార్చి 9న సౌత్ కరోలినాలోని చార్లెస్టన్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. 62 ఏళ్ల బార్నెట్ తుపాకితో కాల్చుకుని మరణించినట్టు పోలీసులు ఆ తర్వాత నిర్ధారించారు. ఘటనా స్థలం నుంచి నోట్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అయితే, విజిల్ బ్లోయర్‌గా బోయింగ్‌పై దావా వేయడం, ఆ తర్వాత ఆయన మృతి చెందడంతో ఆయన మరణంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. మూడు దశాబ్దాలకు పైగా తన జీవితాన్ని బోయింగ్‌కు అంకితం చేసిన బార్నెట్ నార్త్ చార్లెస్టన్ ఫెసిలిటీలో 2010 నుంచి క్వాలిటీ మేనేజర్‌గా పనిచేశారు. ఈ క్రమంలో విమాన ఉత్పత్తిలో భద్రతపై పలుమార్లు ఆందోళన వ్యక్తంచేశారు. మరీ ముఖ్యంగా 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో భద్రతను ప్రశ్నిస్తూ తయారీలో లోపాలను ఎత్తిచూపారు. 2017లో ఆరోగ్య కారణాలతో రిటైరయ్యారు. అయినప్పటికీ బోయింగ్‌పై దావాను కొనసాగించారు.